శాయంపేట జీపీలో పింఛన్ల రికార్డులు తనిఖీ చేస్తున్న సెర్ప్ డైరెక్టర్, జిల్లా ఇన్‌చార్జి అధికారులు (ఫైల్)

'అక్విటెన్స్' కథ కంచికేనా?

ఆధారాలు లేని పింఛన్ల పంపిణీపై చర్యలేవి!

శాయంపేట, డిసెంబర్ 25 : ఎలాంటి ఆధారాలు లేకుండా పింఛన్లు పంపిణీ చేసిన వ్యవహారంపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. శాయంపేట గ్రామ పంచాయతీ పరిధిలో ఆసరా పింఛన్ల పంపిణీ ఇష్టారాజ్యంగా జరిగిన వైనం రాష్ట్ర పేదరిక నిర్మూలన పథకం డైరెక్టర్ తనిఖీల్లో బయటపడింది. కాగా, దీనిపై స్థానిక ఎంపీడీవోను విచారణాధికారిగా నియమించి చేతులు దులుపుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. రాష్ట్రంలో సెర్ప్ డైరెక్టర్ క్షేత్ర స్థాయిలో మండలంలోని ఒక గ్రామాన్ని ఎంచుకుని పింఛన్ల పంపిణీ తనిఖీ చేయాలని వచ్చారు. శాయంపేట జీపీలో రికార్డులు పరిశీలించారు. అయితే కార్యదర్శి వేలిముద్రలతో పంపిణీ చేసిన వాటికి కొన్ని నెలలుగా ఎలాంటి అక్విటెన్స్‌లు లేవు. పింఛన్లలో కేవలం ఐదు శాతం మాత్రమే కార్యదర్శి థంబ్ ద్వారా పంపిణీ చేయాలన్న నిబంధన ఉన్నట్లు తెలిసింది. కాని ఇక్కడ దీన్ని తుంగలో తొక్కినట్లు తెలుస్తోంది. శాయంపేటలో 1,250 పింఛన్లు ఉంటే కార్యదర్శి ద్వారా 109 పింఛన్లను బయోమెట్రిక్ ద్వారా అందజేస్తున్నట్లు అధికారులు తేల్చారు. ఆసరా పింఛన్లు ఒక్కొక్కరికి రూ.2వేలకుపైగా ఇస్తున్నారు. థంబ్‌తో ఎవరికి ఇస్తున్నారో వారి సంతకంతో అక్విటెన్స్‌లు తీసుకోవాల్సిన కార్యదర్శి అలా చేయలేదు. కేవలం 75 మందికే పింఛన్ ఇచ్చారని తనిఖీలో తేలినట్లు చెబుతున్నారు. 'నమస్తే' కథనంతో పింఛన్ల పంపిణీలో రాష్ట్ర వ్యాప్తంగా మార్పులకు శ్రీకారం జరిగింది. ఇకపై అక్విటెన్స్‌లు లేకుండా పింఛన్ల పంపిణీ చేయొద్దని, పూర్తిగా లేవలేని వారికి మాత్రమే థంబ్ ద్వారా ఇవ్వాలని డీఆర్డీవోలకు సీఈవో ఆదేశాలు జారీ చేశారు. అలాగే చనిపోయిన వారి వివరాలను ఎందుకు తొలగించలేదని శాయంపేట పింఛన్ల విభాగం సిబ్బందిని ఉన్నతాధికారులు వివరణ కోరారు. చనిపోయిన వారి లిస్టు రాకపోవడంతోనే తాను తొలగించలేదని సిబ్బంది అధికారులకు వివరణ ఇచ్చుకున్నారు. శాయంపేటలో నెలల తరబడి పింఛన్ల పంపిణీ ఎవరికి చేశారో తెలియని దుస్థితి నెలకొంది. అయితే ఎంపీడీవో విచారణ చేశారా? నివేదికను ఇచ్చారా? ఇప్పటికీ ఈ విషయంలో ఎలాంటి స్పష్టత లేదు. ఈ విషయంపై ఎంపీడీవో ఫణిచంద్రకు పలుమార్లు ఫోన్ చేసినా ఆయన స్పందించలేదు.

ఇరు వర్గాల ఘర్షణ.. పలువురిపై కేసు నమోదు

దామెర, డిసెంబర్ 25 : మండల కేంద్రంలో గోడ విషయంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఎస్సై కొంక అశోక్ కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన గైకోటి శ్రీనుకు చెందిన గోడ, గేట్‌ను ఇదే గ్రామానికి చెందిన కదం నగేశ్, అతడి భార్య రాణి, సుకినె రవీందర్, సుకినె రాజేశ్వరి, హింగె యాదగిరి కూల్చివేస్తున్నారు. ఈ నేపథ్యంలో గోడ కూల్చవద్దంటూ అడ్డుకున్న గైకోటి శ్రీనుతో పాటు శ్రీలత, అన్నమ్మ, బుచ్చయ్యపై సదరు వ్యక్తులు దాడి చేసి గాయపర్చారు. గాయపడ్డ వారి ఫిర్యాదు మేరకు నగేశ్, రవీందర్, రాజేశ్వరి, యాదగిరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I, **TALALA UMAMAHESWARI SREEVALLI** W/o. **TALALA VENKATESH** R/o H.No: 31-3-783, Flat No. 304, Sri Datta Mansion, Parimala Colony, Road No. 10 Hanamkonda. 506370, T.G. Change my name from **NANDIGAMA UMAMAHESWARI SREEVALLI** to **TALALA UMAMAHESWARI SREEVALLI** for all purposes.

PLOTS FOR SALE

★80% బ్యాంకు లోన్‌తో వరంగల్ హైవే ఆనుకొని గేటెడ్ కమ్యూనిటీ DTCP అప్రూవ్డ్ ప్లాట్స్, కంప్లీట్ CC రోడ్స్, ఎల్రక్టిసిటీ, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వాటర్ ట్యాంక్‌తో. సంప్ర: 8109994456.

NT-326623

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

సమగ్ర శిక్షా ఉద్యోగుల బిక్షాటన

హనుమకొండ, డిసెంబర్ 25 : సమగ్ర శిక్షా ఉద్యోగుల సమ్మె బుధవారం 20వ రోజుకు చేరుకుంది. వర్షాన్ని సైతం లెక్క చేయకుండా ఆందోళన కొనసాగిస్తూ ఉద్యోగులు భిక్షాటన చేశారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి సమ్మె శిబిరాన్ని సందర్శించి సమస్యను పరిష్కరించేందుకు ప్రయత్నిస్తానని సంఘీభావం తెలిపారు. ఆల్ ఇండియా గ్రామీణ పోస్టల్ ఉద్యోగుల సంఘం జాతీయ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు శిబిరాన్ని సందర్శించి ఉద్యోగుల డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. సమగ్ర శిక్షా కాంట్రాక్టు ఉద్యోగులకు తక్షణం పే స్కేల్ అమలు చేయాలని టీపీటీఎఫ్ 26న ఇందిరాపార్కు వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి తెలిపారు. హనుమకొండ, వరంగల్ జిల్లాల సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు షఫీ, శ్రీధర్, స్వాతి, జ్యోతి, రఘు, ఉపేందర్, రాధిక, రాష్ట్ర బాధ్యులు శ్రీనివాస్, శ్రీకాంత్, పబ్బు రాజు, సాయి పాల్గొన్నారు.

హనుమకొండ సెంటినరీ బాప్టిస్టు చర్చిలో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు

ఐనవోలు : మండలకేంద్రంలోని చర్చిలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే నాగరాజు

అంబరాన్నంటిన క్రిస్మస్ సంబురాలు

- జిల్లా వ్యాప్తంగా చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు
- యేసు మార్గంలో నడవాలని పాస్టర్ల పిలుపు

కమలాపూర్/కాజీపేట, డిసెంబర్ 25 : మండలంలోని ఉప్పల్, కమలాపూర్, గూడూరు, శనిగరం, భీంపల్లి, అంబాల గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలు బుధవారం క్రైస్తవులు ఘనంగా జరుపుకున్నారు. ఉప్పల్ చర్చిలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రణవ్ కేక్ కట్ చేశారు. కాజీపేట పట్టణంలోని బాపూజీనగర్ సెయింట్ జోసఫ్ చర్చి, డీజిల్ కాలనీ వేళాంకణి చర్చి, గెత్సేమన్ చర్చి, ఆల్ఫా ఓమెగా చర్చి, రహ్మత్‌నగర్ తెలుగు బాప్టిస్ట్ చర్చి, పెంతొకోస్తు చర్చి, సీఎస్ఐ చర్చి, వెంకటాద్రి నగర్ కార్మెల్ బాప్టిస్ట్ చర్చి, సోమిడిలోని బాలయేసు మందిరంక్రైస్తవ భక్తులతో కిక్కిరిసిపోయాయి. పేద క్రైస్తవులకు దుస్తులను పంపిణీ చేశారు. పట్టణంలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా సీఐ సుధాకర్‌రెడ్డి నేతృత్వంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. దామెర మండలంలోని ఊరుగొండ పునీత తేజోరమ్మ చర్చిలో ముదిరాజ్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి సతీశ్ క్రిస్మస్ కేక్ కట్‌చేశారు. ఫాదర్ అల్లం ఇన్నారెడ్డి, ఉపదేశి పోలెపాక మొగిలి పాల్గొన్నారు. పులుకుర్తిలోని తెలుగు బాప్టిస్టు చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ఎస్సై కొంక అశోక్, సంఘ అధ్యక్షుడు గోవిందు దయాకర్, ఫాదర్ రెవరెండ్ ప్రతీజాన్సన్ పాల్గొన్నారు. దామెర, ల్యాదెళ్ల, కోగిల్వాయి, ఓగులాపురం, ముస్త్యాలపల్లి గ్రామాల్లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు. ఎల్కతుర్తి, పెంచికల్‌పేట, జీల్గుల, శాంతినగర్, బావుపేట, సూరారం, దామెర, గోపాల్

నయీంనగర్ : ప్రార్థనలు చేస్తున్న పాస్టర్ కురియన్

పూర్, కోతులనడుమ, దండేపల్లి, కేశవాపూర్ తదితర గ్రామాల్లోని చర్చిల్లో పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ప్రతి ఒక్కరూ స్వార్థం లేకుండా ప్రేమతో జీవించాలని పాస్టర్ కే కురియన్ అన్నారు. ఫాతిమా నగర్ దర్గా రోడ్డులోని రివైవల్ క్రిస్టియన్ సెంటర్‌లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. క్రీస్తు మానవుల కోసమే జన్మించాడని, ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలన్నారు. కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ రాజయ్య, కందుకూరి విజయ్‌పాల్, జూలీ, అక్షిత్, తోట రమేశ్ పాల్గొన్నారు. ధర్మసాగర్ మండలంలోని క్రీస్తుజ్యోతి ప్రార్థన మందిరంలో రెవరెండ్ సంగాల పాల్సన్‌రాజ్, గోపు జయప్రకాశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఆయన సతీమణి వినయరాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రేమ, సహనం, త్యాగం, దాతృత్వమనే సుగుణాల ఆచరణ ద్వారా మానవాళిని సన్మార్గం వైపు నడిపించిన ఏసుక్రీస్తు జీవనం అందరికి ఆదర్శనీయమని తెలిపారు. ఆసియాలోనే అతిపెద్ద చర్చిగా పేరుపొందిన కరుణాపురం క్రీస్తుజ్యోతి ప్రార్థనా మందిరానికి ప్రపంచ స్థాయి గుర్తింపు దక్కిందన్నారు. మండల కేంద్రంలోని పునీత అంతోని దేవాలయంలో ఫాదర్ ప్రవీణ్, జోసఫ్ ప్రత్యేక దివ్యబలి పూజ నిర్వహించారు. ఫాతిమా కేథడ్రల్ చర్చిలో విచారణ గురువు ఫాదర్ కాసు మర్రెడ్డి క్రిస్మస్ సందేశం అందించారు. అనంతరం దివ్య బలిపూజ జరిపారు. వేడుకల్లో ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి హాజరై క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. హంటర్ రోడ్డులోని కల్వరి టెంపుల్లో, న్యూశాయంపేట జంక్షన్‌లోని హర్మోన్ బాప్టిస్టు చర్చిలో వేడుకలు ఘనంగా జరిగాయి. హనుమకొండ సర్క్యూట్ గెస్ట్‌హౌస్ రోడ్డులోని యేరూషలేం బాప్టిస్టు చర్చిలో నిర్మల ఐజాక్ క్రిస్మస్ గ్రీటింగ్ తెలిపారు. పాస్టర్ మార్టిన్ లూథర్ క్రిస్మస్ సందేశాన్ని ఇస్తూ ఆనందం, సమాధానం ఇచ్చేందుకు ఏసుక్రీస్తు ఈ లోకానికి వచ్చాడన్నారు. కార్యక్రమంలో బిషప్ ఐజక్ దామెర, సంఘ పెద్దలు చంద్రమౌళి, విలియం, స్టీవెన్, కుమార్, గాబ్రియేలు, పీటర్ పాల్గొన్నారు. ఏసుక్రీస్తు అందరికి జీవితాల్లో నూతన కాంతులు విరజిమ్మాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. ఐనవోలులోని రోమన్ క్యాథలిక్ చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొని నాయకులు, గ్రామస్తులతో కలిసి కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గం పరిధిలోని 700 మంది పాస్టర్ల కుటుంబాలకు తన సొంత ఖర్చులతో బట్టల పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు సమ్మెట మహేందర్‌గౌడ్, మండల మహిళా అధ్యక్షురాలు ఇల్లందుల ఎలీషా, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి సుధీర్, మండల అధికార ప్రతినిధి కొత్తూరి సునీల్

హనుమకొండ : క్రిస్మస్ కేక్ కట్ చేస్తున్న ఐజాక్

ధర్మసాగర్ : కరుణాపురం చర్చిలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

కేక్ కట్ చేస్తున్న సిరిసిల్ల రాజయ్య తదితరులు

ఉప్పల్ : క్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తున్న క్రైస్తవులు

నిబద్ధత కలిగిన రచయిత అంపశయ్య నవీన్

హనుమకొండ, డిసెంబర్ 25 : తెలుగు సాహితీ ప్రపంచంలో నిబద్ధత కలిగిన నవలా చక్రవర్తి, నిత్య నవనీతుడు అంపశయ్య నవీన్ రచించిన నవలలు భావితరాలకు ఆదర్శంగా నిలుస్తాయని కాకతీయ విశ్వవిద్యాలయ విశ్రాంత ప్రొఫెసర్ మిట్టపల్లి రాజేశ్వరరావు అన్నారు. మంగళవారం హనుమకొండలోని వాగ్దేవి డిగ్రీ అండ్ పీజీ కళాశాల సెమినార్ హాల్‌లో డాక్టర్ అంపశయ్య నవీన్ 84వ జన్మదినం సందర్భంగా నిర్వహించిన సాహితీ సభ జరిగింది. డాక్టర్ ఆగపాటి రాజ్‌కుమార్ స్వాగతం పలుకగా, సహృదయ సాహితీ సంస్థ అధ్యక్షుడు, ప్రముఖ సాహితీవేత్త గిరిజా మనోహర్‌బాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై అంపశయ్య నవీన్ రచించిన 'ప్రేమకు ఆవలి తీరం' నవలను 'బీ హ్యాండ్ ది షోర్ ఆఫ్ లవ్' అనే పేరుతో ఇంగ్లిష్‌లోకి అనువాదం చేసిన గ్రంథాన్ని ఆవిష్కరించారు. అంపశయ్య నవీన్ తన సాహిత్యం ద్వారా ఎంతో మంది యువ రచయితలకు ఆదర్శంగా నిలుస్తున్నాడని రాజేశ్వర్‌రావు తెలిపారు. కాగా, అంపశయ్య నవీన్ లిటరరీ ట్రస్ట్ కార్యదర్శి స్వప్న నివేదిక సమర్పించారు. అనంతరం డాక్టర్ కర్రె సదాశివ రచించిన 'అంపశయ్య నవీన్ కథలు ఒక పరిశీలన' అనే గ్రంథాన్ని అతిథులు ఆవిష్కరించారు. నవీన్ లిటరరీ ట్రస్ట్ ద్వారా బహుమతులు పొందిన నాలుగు నవలలను ప్రముఖ రచయిత్రి నెలుట్ల రమాదేవి, గిరిజా మనోహర్‌బాబు, శశాంక సమీక్షించారు. అనంతరం బహుమతులు పొందిన నవల రచయితలు సంధ్య, మనోహరాచారి, బండారు శంకర్, ఆర్‌సీ కృష్ణస్వామి రాజును సత్కరించారు. కార్యక్రమంలో రామాచంద్రమౌళి, వీఆర్ విద్యార్థి, పొట్లపల్లి శ్రీనివాసరావు, రామ రత్నమాల, సతీశ్, తాడిచర్ల రవి పాల్గొన్నారు.

రచయితలు, సాహితీవేత్తలను సన్మానిస్తున్న నిర్వహకులు

శ్రీదేవి మృతిపై సమగ్ర విచారణ జరిపించాలి

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 25 : హనుమకొండ డబ్బాల ప్రాంతంలో ఏకశిల జూనియర్ కాలేజీలో ఇంటర్ చదువుతున్న విద్యార్థిని గుగులోత్ శ్రీదేవి మృతిపై సమగ్ర విచారణ జరిపి కాలేజీ యాజమాన్యం, కరస్పాండెంట్ గౌరు తిరుపతిరెడ్డిపై కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని పీడీఎస్‌యూ, ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, ఇతర విద్యార్థి సంఘాల నాయకులు కాజీపేట ఏసీపీ తిరుమల్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహారావు, ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి బాషబోయిన సంతోష్, ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ మాట్లాడుతూ.. ఏకశిల విద్యా సంస్థలు పర్మిషన్ లేకుండా, విద్యార్థులకు కనీస వసతులు కల్పించకుండా, మార్కులు, ర్యాంకులే ధ్యేయంగా చదువుల పేరిట విద్యార్థులను మానసిక ఒత్తిడిలకు గురిచేయడంతో ఇంటర్ విద్యార్థిని శ్రీదేవి కాలేజీలో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడిందని, మృతికి కాలేజీ యాజమాన్యమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. సంబంధిత విద్యాశాఖ అధికారులు, పోలీసులు స్పందించి మృతిపై సమగ్ర విచారణ జరపాలన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఏకశిల విద్యాసంస్థలు సరైన పర్మిషన్స్‌లేకుండా, ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా, విద్యార్థుల వద్ద నుంచి లక్షల రూపాయల ఫీజులు వసూలు చేస్తూ చివరికి విద్యార్థుల ప్రాణాలు పోతున్నా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు జస్వంత్, సాయికుమార్, సందీప్, విజయ్, గణేశ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు రవితేజ, సంతోష్, కుమార్, చరణ్, పీడీఎస్‌యూ జిల్లా నాయకులు పృథ్వీరాజ్, వంశీ, రమేశ్ రాథోడ్, పవన్ కల్యాణ్ పాల్గొన్నారు.

ఏసీపీకి వినతిపత్రం అందజేస్తున్న విద్యార్థి నాయకులు

మహిళ పై లైంగికదాడికి యత్నం

నిందితుడిపై కేసు నమోదు చేసిన పోలీసులు

కమలాపూర్, డిసెంబర్ 25 : మండలంలోని గుండేడు గ్రామానికి చెందిన మహిళపై అదే గ్రామానికి చెందిన మేకల కనుకయ్య (55) లైంగికదాడికి యత్నించినట్లు ఎస్సై వీరభద్రరావు బుధవారం తెలిపారు. మహిళ రాత్రి ఇంటి వద్ద ఒంటరిగా ఉండగా కనుకయ్య ఆమెను బలవంతంగా స్కూల్లోకి తీసుకెళ్తుండగా కేకలు వేసింది. దీంతో గ్రామస్తులు రావడంతో పరారయ్యాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెల్లడించారు.

ఘనంగా మాజీ ప్రధాని వాజ్‌పేయి శత జయంతి

హనుమకొండలో వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

వరంగల్/దామెర/హసన్‌పర్తి/శాయంపేట, డిసెంబర్ 25 : మాజీ ప్రధాన మంత్రి, భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం పార్టీ జిల్లా కార్యాలయంలో బీజేపీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పులి సరోత్తం రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కోలను సంతోష్‌రెడ్డి, నాయకులు పాశికంటి రాజేంద్రప్రసాద్, చిర్ర నర్సింగ్‌గౌడ్, చాంద్ పాషా పాల్గొన్నారు. దామెరలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ పెసరు విజయచందర్‌రెడ్డి వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్‌చేసి పీహెచ్‌సీ, పోలీస్‌స్టేషన్‌లో పంపిణీ చేశారు. వాజ్‌పేయి దేశానికి చేసిన సేవలు మరువలేనివని, ఆయనను యువత స్ఫూర్తిగా తీసుకుని అన్ని రంగాల్లో రాణించాలన్నారు. బీజేపీ మండలాధ్యక్షుడు జంగిలి నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీరాంరెడ్డి, ముత్యాల శ్రీనివాస్ పాల్గొన్నారు. ల్యాదెళ్లలో జరిగిన కార్యక్రమంలో సూర చందర్, వేల్పుల సుధాకర్, రమేశ్ పాల్గొన్నారు. హసన్‌పర్తిలో కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. శాయంపేటలో వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బీజేపీ జిల్లా ప్రముఖ్ జన్నె మొగిలి, రాయరాకుల మొగిలి పాల్గొన్నారు.

దామెర : పండ్లు పంపిణీ చేస్తున్న డాక్టర్ విజయచందర్‌రెడ్డి

శాయంపేట : శత జయంతిలో పాల్గొన్న నాయకులు



హసన్‌పర్తి : వాజ్‌పేయి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

శ్రీ మల్లిఖార్జునస్వామి దేవస్థానము
గ్రా॥, మం॥ ఐనవోలు, హనుమకొండ జిల్లా.

లేఖ నెం. SMSD/109/2024 తేది. 23-12-2024

సీల్డు టెండర్ కం.బహిరంగ వేలము ప్రకటన-౯

దేవాదాయ ధర్మాదాయ శాఖ, హనుమకొండ జిల్లా, గ్రా॥, మం॥ ఐనవోలు నందు వేంచేసియున్న శ్రీ మల్లికార్జునస్వామి వారి దేవస్థానము నందు 2025 సం॥రము కొబ్బరి కాయలు అమ్ముకొను హక్కులైసెన్స్ సీల్డు టెండర్ కం. బహిరంగ వేలము తేది. 27-12-2024 రోజున నిర్వహించుటకు నిర్ణయించనైనది. ఆసక్తికలవారు పూర్తి వివరముల కొరకు ఫోన్ నెం. 9949922547, 9652516722 సంప్రదించగలరు.

సం/- కార్యనిర్వహణాధికారి

ఏకశిల హాస్పిటల్ ఎదుట ఆందోళన

ఏకశిల హాస్పిటల్ ఎదుట ఆందోళన వ్యక్తం చేస్తున్న కుటుంబ సభ్యులు

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 25 : వైద్యుల నిర్లక్ష్యం కారణంగా మృతి చెందిందంటూ ఆరోపిస్తూ హనుమకొండలోని ఏకశిల(మ్యాక్స్‌కేర్) హాస్పిటల్ ఎదుట మృతురాలి బంధువులు ఆందోళనకు దిగారు. భర్త, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. నెక్కొండ మండలం తోపనపల్లికి గ్రామానికి చెందిన రవళి (26)కి కిడ్నీలో రాళ్లు రావడంతో ఈ నెల 20న ఏకశిల హాస్పిటల్‌లో చికిత్స కోసం వచ్చినట్లు తెలిపారు. ఈ క్రమంలో చికిత్స చేస్తున్న వైద్యులు రవళి మృతి చెందిందని బుధవారం చెప్పారు. వైద్యుల నిర్లక్ష్యం వల్లే రవళి మృతి చెందిందని ఆమె భర్తతో పాటు కుటుంబీకులు, బంధువులు ఆస్పత్రి ఎదుట నిరసన తెలిపారు. మృతురాలికి ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారని కన్నీరుమున్నీరయ్యారు. తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ దవాఖాన ఐసీయూ ఎదుట బైఠాయించి ఆందోళనకు దిగారు.

జాతీయస్థాయి బాక్సింగ్ పోటీలకు అమ్రిన్, భార్గవ్

అమ్రిన్, భార్గవ్‌ను అభినందిస్తున్న డీవైఎస్‌వో అశోక్‌కుమార్

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 25 : జనవరి 10 నుంచి 12 వరకు జరగబోయే సౌత్‌జోన్ సబ్ జూనియర్స్ అండర్-14 జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపికైన ఎల్కతుర్తికి చెందిన అమ్రిన్, భార్గవ్‌ను డీవైఎస్‌వో గుగులోత్ అశోక్‌కుమార్ అభినందించారు. ఈ నెల 20, 21న హైదరాబాద్‌లో జరిగిన సౌత్‌జోన్ స్టేట్ లెవల్ బాక్సింగ్ పోటీల్లో అమ్రిన్ గోల్డ్‌మెడల్, బొచ్చు భార్గవ్ సిల్వర్ మెడల్ సాధించినట్లు తెలిపారు.

రౌడీషీటర్లు హద్దు మీరితే కఠిన చర్యలు

రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ ఇస్తున్న ఎస్సై పరమేశ్

శాయంపేట డిసెంబర్ 25 : రౌడీషీటర్లు ఎవరైనా హద్దు మీరితే కఠిన చర్యలు తీసుకుంటామని శాయంపేట ఎస్సై జక్కుల పరమేశ్ హెచ్చరించారు. శాయంపేట స్టేషన్లో మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన రౌడీషీటర్లను పిలిపించి బుధవారం కౌన్సెలింగ్ ఇచ్చారు. శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలిగించకుండా రౌడీషీటర్లు తమ హద్దుల్లో ఉండాలని హెచ్చరించారు. గొడవలు, అల్లర్లకు దిగితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలన్నారు.

గుట్కా ప్యాకెట్ల స్వాధీనం

ఒకరిపై కేసు నమోదు

సీజ్ చేసిన గుట్కాప్యాకెట్లను చూపుతున్న ఎస్సై పరమేశ్

శాయంపేట డిసెంబర్ 25 : నిషేధిత గుట్కా ప్యాకెట్లను విక్రయిస్తున్న వాటిని సీజ్ చేసి ఒకరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై జక్కుల పరమేశ్ బుధవారం తెలిపారు. వివిధ గ్రామాల్లో బుధవారం పెట్రోలింగ్ చేస్తుండగా మండలంలోని వసంతపూర్ గ్రామంలో కోసరి గోపాల్ తన కిరాణా దుకాణంలో నిషేధిత గుట్కాలు అమ్ముతున్నట్లు సమాచారం వచ్చిందని చెప్పారు. కిరాణా షాపు వద్దకు వెళ్లే సరికి గోపాల్ పోలీసులను చూసి పారిపోతుండగా, అతడిని పట్టుకుని షాపును తనిఖీ చేసినట్లు తెలిపారు. దుకాణంలో రూ.22,500 విలువైన నిషేధిత గుట్కా ప్యాకెట్లు లభించాయన్నారు. గుట్కా ప్యాకెట్లను సీజ్ చేసి దుకాణ నిర్వాహకుడు గోపాల్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. పోలీసు సిబ్బంది సాగర్, ఖలీద్ ఉన్నారు.

ఎన్‌సీసీ కేడెట్లను అభినందిస్తున్న ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ జ్యోతి

ఎన్‌సీసీ ఎయిర్‌వింగ్ కేడెట్స్‌కు అభినందనలు

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 25 : కర్ణాటక రాష్ట్రం బెల్గామ్ జిల్లాలో నిర్వహించిన జాతీయ స్థాయి ఎన్‌సీసీ ఎయిర్‌వింగ్ కేడెట్స్ ట్రేకింగ్ క్యాంపులో యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీకి చెందిన ముగ్గురు ఎన్‌సీసీ ఎయిర్‌వింగ్ కేడెట్స్ అనిల్‌కుమార్, నవీన్, మహేష్ మొదటి బహుమతి సాధించారు. వార